
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(2), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సాహిత్యం - సమాజ హితం

డా॥ దుస్సాని నరసా రెడ్డి
స్కూల్ అసిస్టెంట్.(తెలుగు) అంకంపల్లి జిల్లాపరిషత్ హైస్కూలు,
బెలుగప్ప మండలం, అనంతపురం జిల్లా,

ఉపోద్ఘాతం :-

సాహిత్యమనగా 'హితము'తో కూడినదని అర్థము. మానవుని అనుభవాలకు, అనుభూతులకు ప్రతిబింబం సాహిత్యం. సమాజాభివృద్ధికి, సమాజం సుఖశాంతులతో పరిఢవిల్లడానికి, సమాజంలోని వ్యక్తులు నీతిమంతులుగ, ధర్మాను వర్తనులుగ, ఉత్తములుగ తయారగుటకు సాహిత్యం ఎంతో దోహదం చేస్తుంది. మానవునకు చిత్తశాంతిని, ఆనందాన్ని, ఉపదేశాన్నిస్తుంది. తరతరాల మన చరిత్రను, సంస్కృతిని, ఆచార వ్యవహారాలను, ఆదర్శ పురుషుల జీవితాలను, ధర్మాలను పదిలపరచి భావితరాల వారికి మార్గదర్శనం చేస్తుంది సాహిత్యం. దీనినే ప్రాచీనులు

"శిక్షతి ధర్మం రక్షతి శీలం
పరిహరతి మాన సంతాపమ్
విభాజతి సత్యా సత్యే
సత్యం సారస్వత నేవా"- అని ప్రవచించారు.

అంటే సాహిత్యం ధర్మాన్ని అభ్యసింపచేస్తుంది. శీలాన్ని రక్షిస్తుంది. మానసిక తాపాన్ని పరిహరిస్తుంది. సత్యాన్నుండి అసత్యాన్ని వేరు చేస్తుంది. అంతేకాదు సాహిత్యం యొక్క ప్రధాన ప్రయోజనం ఆనందమైనా, కీర్తి, అర్థ సంపాదన, వ్యవహార జ్ఞానం, ఉపదేశం మొదలైనవి ఆనుషంగిక ఫలాలుగ ప్రాచీనులు పేర్కొన్నారు.

విషయ వివరణ :-

"కావ్యం యశసేఽర్థ కృతే వ్యవహార విదే శివేత రక్షతయే
సద్యః పర నిర్వృతయే కాంతా సమ్మిత తయోపదేశ యుజే"

సాధు కావ్య పఠనం వలన కళాభిజ్ఞత, కీర్తి ప్రతిష్ఠలే కాకుండా ఉచితానుచిత జ్ఞానంతో చతుర్విధ పురుషార్థాలను (ధర్మ, అర్థ,కామ, మోక్షములు) పండించుకోవచ్చు. అప్పకవి, "తనకు హితార్థము లెరిగించు నఘంబు లడగు ధనము శోభనము యశంబును గూర్చు నఖిల సురల ।గనబడగా। జేయు" అని చెప్పి సాహిత్యం ఆత్మ బంధువు వలె హితవును వచించేదిగా సూచించినాడు.

ఈ విధంగానే వేంకట పార్వతీశ కవులు సాహిత్యాన్ని గూర్చి ప్రస్తావిస్తూ

"మించు సంసార జలధి దాటించు నావ
మంచి చెడ్డల గతు లేర్పరించు త్రోవ
మానసిక రోగముల నెల్ల మాన్పు మందు
మహితి దిప్తి కరంబైన మంచి విందు"


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(2), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అంటూ సాహిత్యాన్ని ఇహపర సుఖ సాధనంగా పేర్కొన్నాడు. ఈ సందర్భంలోనే

"పటు తరాల సంపుట పాక కలన
కనకమ్ము తప్తమై వన్నె గన్నయట్లు
సరస కావ్య రసామృతా స్వాదనమున
హృదయసీమ పవిత్రమై యెసక మెసగు"

ఈ కవుల దృష్టిలో సాహిత్య ప్రయోజనం 'జ్ఞానలబ్ధి'. ఈ జ్ఞానం హృదయగత సమస్త కలుషాలను హరించి సత్యదర్శనాన్ని కలిగిస్తుంది. అదే అన్ని శుభాలకు మూలమవుతుంది.

ఇంతటి మహాప్రయోజనాలను సాహిత్య స్రష్ట ఏ విధంగా మానవ జాతికి కలిగింప జేస్తున్నాడంటే వస్తువు, పాత్రల రూపంలో అని చెప్పవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి ఏ విధంగా ఉంటే ఉత్తముడు అనగా ఏ లక్షణాలు అతనిలో ఉండాలి? అని అనుకుంటే, ఈ విషయాన్ని పోతనగారు ప్రహ్లాదుని పాత్ర ద్వారా చెప్పినతీరు ఆచరణీయము.

తన యందు నఖిల భూతములందు నొక భంగి
సమహితత్వంబున జరుగు వాఁడు
పెద్దల బొడగన్న భృత్యుని కైవడి
చేరి నమస్కృతుల్ సేయువాఁడు
కన్నుదోయి నన్యకాంత లడ్డంబైన
మాతృభావన సేసి మరలు వాఁడు
తల్లి దండ్రుల భంగి ధర్మవత్సలతను
దీనులఁ గావఁ జింతించు వాడు
నముల యెడల సోదర స్థితి జరుపువాఁడు
దైవతము లంచు గురువుల దలంచు వాడు
లీలలందును బొంకులు లేని వాఁడు
లలిత మర్యాదుఁడైన ప్రహ్లాదు । డధిప !

పై చెప్పిన గుణముల నలవరచుకొన్న సమాజంలో ఈనాడు మనం చూస్తున్న అరాచకాలు, హత్యలు, దోపడీలు, మానభంగాలు, అలజడులు మాయమవుతాయి. మనిషి 'మనీషి'అవుతాడు. ఎంత మంచి లక్షణాలను భాగవతం అందించిందో చూడండి! సృష్టిలో సమస్త ప్రాణులను సమానంగా చూడడం అనే ఒక్క గుణాన్ని అలవరచుకుంటే చాలు హత్యలు, దోపిడీలు సమాజం నుండి దూరమవుతాయి. పరకాంతలను మాతృభావంతో చూడాలట. ఎంత ఉదాత్తాశయం! ఉచ్చనీచాలు మరచిపోయి 'ఆడది' కనబడితే చాలు వెఱ్ఱెక్కి పోయి చిన్నా పెద్ద అనే భేదం లేకుండా ప్రవర్తించేవారు తప్పక పాటించవలసిన నియమం యిది. తరువాతిది గురువులను దైవముగా భావించుట. మన భారతీయ సంస్కృతిలో 'గురువు' నకు ఎంతో ఉన్నతమైన స్థానం ఉంది. ఎంతటి గొప్పవారైన గురువు నాశ్రయించవలసిందే. అవతార పురుషులైన శ్రీరామ చంద్రునంతటి వాడు వసిష్ఠ, విశ్వామిత్రుల వద్ద, శ్రీకృష్ణ బలరాములు సాందీపని వద్ద ఎంతో నియమంతో, వినయంతో విద్యాభ్యాసం చేశారు. గురువు మాట జవదాటక, గురువు ఆశీర్వాదంతో ఉత్తమ శిష్యులనిపించుకొన్నారు. వ్యక్తిని సౌశీల్యవంతునిగా, జ్ఞానిగా తీర్చిదిద్ది మార్గదర్శనం చేసేవాడు గురువు. అందులకే పూజనీయుడతడు. ఈనాడు 'గురువు' పై గురి లేదు. విద్యపై శ్రద్ధ లేదు. అందుకే గురు శిష్య సంబంధాలు అపహాస్యం పాలవుతున్నాయి. ఈ విధంగా ప్రహ్లాదుని పాత్ర ద్వారా పోతన వచించిన ఒక్కొక్క లక్షణం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(2), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఒక్కొక్క అమృత గుళిక. పశు ప్రవృత్తి కలిగిన మానవులను సన్మార్గులుగా తీర్చిదిద్దేవి పైలక్షణాలే. ఇదే విధంగా భారతంలో తిక్కనగారు

"ఒరులేయవి యొనరించిన
నరవర ! యప్రియము తన మనంబున కగుఁదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్" –

అని బోధించారు. ఇతరులు ఏ పనులు చేస్తే మనకు బాధ కలుగుతుందో అవి మనం ఇతరులకు చేయకుండా ఉండటమే అన్ని ధర్మములలోనికి పరమ ధర్మము. ఈ ఒక్క సూక్తిని ఆచరించిన చాలు సమాజం సన్మార్గంలో పయనిస్తుంది. ఈ విధంగా సాహిత్యం ద్వారా ఎన్నో ఉపదేశాలను గ్రహించ వచ్చు. ఇటువంటి సందేహాల నందించే సాహిత్యమే ఉత్తమ సాహిత్యం. ఇది సమాజానికెంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

సాహిత్యం, మానవుడు భౌతికంగా ఏ విధంగా ప్రవర్తించి సన్మార్గుడు కావాలో తెలియ జేయుటయే గాక ఆధ్యాత్మికోన్నతిని ఎలా సాధించాలో కూడా బోధిస్తుంది. భారతదేశం కర్మభూమి. మనలో ఆధ్యాత్మిక చింతన ఉంది. కనుక ఆ పరమాత్మునికి సంబంధించిన ఎన్నో రహస్యాలను మన పెద్దలు, గురువులు సాహిత్యం ద్వారా తెలియ చెప్పారు. భగవంతుని చేరుకొనుటకు వలయు మార్గాలను అనేక భక్తుల కథల రూపంలో మనకందించారు. ముఖ్యంగ భాగవతం నవవిధ భక్తి మార్గాలను ప్రతిపాదించింది.

"తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తి మార్గముల సర్వాత్మున్ హరిన్నమ్మి స
జ్జనుడై యుండుట భద్రముంచుఁదలతున్ సత్యంబు దైత్యోత్తమా !"

ఈ తొమ్మిది మార్గాలలో ఏ మార్గములోనైనా హరిని పొందవచ్చును. హరి భక్తి లేనివాడు "పాదయుగము తోడి పశువు" అని భాగవతం తెలుపుతోంది. అంటే మానవుడు, నశ్వరము, అనిత్యమైన భౌతిక విలాసాలలో మునిగి పోకుండ, శాశ్వతము నిత్యమైన ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని సాహిత్యం ప్రబోధిస్తుంది.

ఈ విధంగా సాహిత్యం సంఘంలో వ్యక్తికి సంబంధం ఉన్న అన్ని కోణాలను స్పృశిస్తూ వ్యక్తి ఆదర్శాలకూ, ప్రపంచపు పోకడలకూ పొత్తు కుదరని తావుల పరిష్కర్తగా నిత్యజీవితంలో ఎంతో తోడ్పడుతుంది. అందుకే అనాది కాలం నుండి నేటి వరకు సాహిత్యం నిత్య జీవితంలో ప్రభువు వలె శాసిస్తూ మిత్రుని వలె హితవు చెప్పు, కాంతవలె రంజిపచేస్తు ఉపకరిస్తుంది.

<u>ముగింపు</u> :-

ఆర్థిక ఉపయోగ రూపంలో సాహిత్యం ఈనాటి యాంత్రిక యుగంతో పోటీపడలేక పోయిన యిది మన మనస్సుతో పాటు సర్వేంద్రియ వ్యాపారాలకు చైతన్య స్ఫూర్తిని కల్పిస్తూ సాత్విక భావోదయంతో పరమ రమణీయమైన ఒకానొక మధురాను భూతితో ఆనంద పారవశ్యావధులను దర్శింప చేస్తూ మహాప్రయోజనాన్ని పంచుతుంది. అదే బ్రహ్మానంద సహోదరం. అందుకే మనవారు సాహిత్యాదర్శాన్ని శివ, సత్య, సుందరాల సమ్మేళనంగా పేర్కొన్నారు.ఇంతటి విశిష్ట ప్రయోజనాలున్న సాహిత్యాన్ని మనం యువతకు అందించి వారికి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(2), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అందు అభిరుచిని, అభినివేశాన్ని కలిగించాలి, అంతేకాని నిరుపయోగమైనదని ప్రక్కకు నెట్టేస్తే యువత చదువుకొన్న మూర్ఖులుగా తయారవుతుంది. తద్వారా సమాజం నైతికంగా పతనమవుతుంది. మన సంస్కృతి, మన పరంపర లుప్తమైపోతాయి. కాబట్టి సాహిత్యం మన కందించే ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని మన సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందివ్వాలి.

ఆధార గ్రంథాలు

1. ఆంధ్ర మహాభాగవతము - బమ్మెర పోతన
2. కావ్య ప్రకాశం - మమ్మటుడు
3. ఏకాంత సేవ - వేంకట పార్వతీశ కవులు